జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 3 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :12 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ఉరకలేస్తున్న కృష్ణమ్మ

- ఒడిసిపట్టుకునే అవకాశం లేక సముద్రంలో కలిసిన గోదావరి జలాలు
- తగ్గుముఖం పట్టిన ప్రాణహిత, ఇంద్రావతి... శాంతించిన గోదావరి
- దేవాదులలో 8 మోటార్లతో పంపింగ్
- ఎగువ పరీవాహకంలో వర్షాలతో కొనసాగుతున్న కృష్ణమ్మ ఉరుకులు
- ఆల్మట్టి, నారాయణపూర్, ఉజ్జయినీ నుంచి లక్ష క్యూసెక్కుల వరద
- శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద... క్రమంగా పెరుగుతున్న నిల్వలు

హైదరాబాద్ /గద్వాల/అచ్చంపేట/కొల్లాపూర్/భద్రాచలంటౌన్ /కన్నాయిగూడెం:
అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలతో గత ఆదివారం ఉదయం 6గంటల వరకు ఏకంగా 185.71 టీఎంసీల గోదావరి జలాలు కడలిపాలయ్యాయి. ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి భీకరంగా పోటెత్తడంతో.. ఒడిసిపట్టుకునే అవకాశం లేక వచ్చి న వరద వచ్చి నట్టు సముద్రంలో కలిసిపోయింది. ఇప్పటి వరకు ఉపనది కడెం నుంచి కడెం ప్రాజెక్టుకు 10.48 టీఎంసీలు, గోదావరి ప్రధాన పాయపై ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 18.71టీఎంసీలు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 36.95 టీఎంసీల వరద వచ్చింది. కడెం, ప్రాణహిత, ఇంద్రావతి పరీవాహకంలో కురిసిన ఎడతెరపి లేని వర్షాలతో నిన్న మొన్నటి వరకు ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. వర్షాలు విరామం తీసుకోవడంతో క్రమంగా శాంతిస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమ స్థలంలో నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌కు ప్రాణహిత నుంచి ప్రస్తుతం 5.52 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, గేట్లన్ని ఎత్తి ఉండడంతో వచ్చి న వరద వచ్చి నట్టు కిందకు వెళ్లిపోతోంది. దిగువన ఉన్న సమ్మక్క బరాజ్‌కు 5.54 లక్షల క్యూసెక్కులు, దాని కింద ఉన్న సీతమ్మసాగర్ బరాజ్‌కు 9.05 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చింది వచ్చినట్టు కిందకు విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 42.09 అడుగులు, ప్రవాహం 9.27 లక్షల క్యూసెక్కులకు తగ్గిపోవడంతో తొలి ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించుకున్నారు. గోదావరి ప్రధానపాయపై ఎగువన ఉన్న శ్రీరాంసాగర్ పాజెక్టుకు 19,457 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో గరిష్ట నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను 34.1 టీఎంసీలకు నిల్వలు చేరాయి.

కడెం ప్రాజెక్టు గరిష్ట సామర్థ్యం 4.7 టీఎంసీలు కాగా, 3.5 టీఎంసీల నిల్వను కొనసాగిస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 16,048 క్యూసెక్కులు వస్తుండగా, 20.18 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికిగాను 19.87 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ నంది పంప్‌హౌస్ ద్వారా 15,750 క్యూసెక్కుల నీటిని మేడారం రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి గాయత్రి పంప్‌హౌస్ ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని మిడ్‌మానేరు రిజర్వాయర్‌కు తరలిస్తున్నారు. దీంతో మిడ్‌మానేరులో 27.55 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికిగాను 13.12 టీఎంసీలకు నిల్వలు చేరాయి.

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గుట్టలగంగారంలో ఉన్న దేవాదుల ప్రాజెక్టులో అధికారులు 8 మోటార్లు ఆన్ చేసి నీటి పంపింగ్ కొనసాగిస్తున్నారు. దేవాదులలోని మూడు ఫేజ్‌ల్లో ఫస్ట్ ఫేజ్‌లో రెండు, రెండో ఫేజ్‌లో రెండు, ఫేజ్ త్రీలో 6 మోటార్లు ఉన్నాయి. ఈ క్రమంలో శనివారం 5 మోటార్లతో పంపింగ్ కొనసాగించిన అధికారులు, ఆదివారం మరో మూడు మోటార్లను ఆన్‌చేశారు. మొత్తం 8 మోటార్లతో 2,129 క్యూసెక్కుల నీటిని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొల్లబుద్దారం వద్ద ఉన్న భీంఘన్‌పూర్ రిజర్వాయర్‌లోకి నీటిని పంపింగ్ చేస్తున్నారు.

**ఉరకలేస్తున్న కృష్ణమ్మ ..**

కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో వర్షాలతో కర్ణాటకలో కృష్ణా ప్రధాన పాయపై ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టుకు 1.03 లక్షల క్యూసెక్కుల వరద కొనసాగుతుండగా, 123.08 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గాను 112.29 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 1.11లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో దిగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టుకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తగా, వచ్చింది వచ్చినట్టు కిందకు విడుదల చేస్తున్నారు. మహారాష్ట్రలో ఉపనది భీమాపై ఉన్న ఉజ్జయినీ ప్రాజెక్టుకు 59,971 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, జలాశయం ఇప్పటికే నిండడంతో 95 వేల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో దిగువన తెలంగాణలో ఉన్న జూరాల ప్రాజెక్టుకు 1.68 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, విద్యుదుత్పత్తి, గేట్ల ద్వారా 1.78 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండడంతో దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. శ్రీశైలంలో 1.69 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా, 215.81 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గాను 76.86 టీఎంసీలకు నిల్వలు చేరాయి. ప్రస్తుత వానాకాలంలో ఇప్పటి వరకు శ్రీశైలంలో 51 టీఎంసీలు వచ్చి చేరాయి. మరో 138.98 టీఎంసీలు చేరితే ప్రాజెక్టు నిండుతుంది.

# నీటి బొట్టు ఉంటే ఒట్టు!



- తాండూరు బస్ డిపోలో మంచినీటి సమస్య
- ప్రయాణికులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు
- ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ ఉద్యోగులకు తప్పని తిప్పలు
- మంచినీటి సమస్య పరిష్కారానికి అధికారుల నిర్లక్ష్యం

# భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.



# బోనమెత్తిన బషీరాబాద్



- ఘనంగా పోచమ్మ--రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకలు
- -ప్రత్యేక పూజలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేష్ మహారాజ్
- -మాజీ జడ్పిటిసి రాకేష్ మహారాజ్
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్

# 12వ వార్డులో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు

**పోతరాజులతో కలిసి నృత్యం చేసిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన**



**షాద్‌నగర్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి ):** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. వేడుకల్లో చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పోతరాజులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయనతో పాటు భక్తులు, స్థానికులు కూడా నృత్యంలో పాల్గొని బోనాల సంబరాలను మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్లు దిలీప్ కుమార్, పెంటయ్య, అప్పి, బచ్చలి నరేష్, సంతోషి, చందూలాల్, ముబారక్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, గంగనమని సత్తయ్య, జేపీ కాలనీ వాసులు గంద్రతి కిరణ్, శివశంకర్, లక్ష్మణ్, సాయి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# శంభీపూర్ లోని బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బోనాలు ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబిస్తూ, ఎంతో భక్తిశ్రద్దలతో జరుపుకునే పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, గడ్డపోతారం మునిసిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి,ఆగస్టు02 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బండెల సుధాకర్ రెడ్డి తల్లి బండెల అంతమ్మ వృద్ధాప్యంలో అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం చంద్రధన గ్రామంలోని బండెల సుధాకర్ రెడ్డి నివాసానికి వెళ్లి మృతురాలి పార్థివ దేహం వద్ద పుష్పాంజలి ఘటించి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బండెల సుధాకర్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,చంద్రధన గ్రామ ఉప సర్పంచ్ ఎన్నెంగ్ల రవీందర్ రెడ్డి,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ ఎంపిటిసి రాములు,ఎఏంసి డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భక్కి రాఘవేందర్,వార్డు సభ్యులు కిట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రకంటి రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# స్నేహితుల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో ఆనందంగా గడిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి):** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయక శిబిరంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న చిన్నారులు సాయిజెన్ శేఖర్‌కు ప్రేమాభిమానాలకు గుర్తుగా ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు చిన్నారులు చూపిన ఈ అభిమానానికి సాయిజెన్ శేఖర్ హర్షం వ్యక్తం చేస్తూ వారితో ఆప్యాయంగా ముచ్చటించి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులందరికీ చాక్లెట్లు పంపిణీ చేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. చిన్నారులు ప్రేమతో ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని సాయిజెన్ శేఖర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎంటెక్ డేటా సైన్స్ లో మొదటి ర్యాంక్ సాధించిన అగ్ని మండల రాజేశ్వరి

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి)** :కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన అగ్నిమండల రాజరాజేశ్వరి గీతం హైదరాబాద్‌లో ఎం.టెక్ డేటా సైన్స్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, కుమారి అగ్నిమండల రాజరాజేశ్వరి సాధించిన ఈ విజయం వసంతనగర్ డివిజన్‌కే కాకుండా కూకట్‌పల్లి నియోజకవర్గానికే ఆదర్శమని పేర్కొన్నారు. గీతం యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించి, విశాఖపట్నం లోక్‌సభ సభ్యులు, గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ మతుకుమిల్లి భరత్ చేతుల మీదుగా, అలాగే ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా గోల్డ్ మెడల్, మెమెంటో, ప్రతిభా సర్టిఫికెట్ అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మరోసారి ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అగ్నిమండల రాజరాజేశ్వరి తల్లి అగ్నిమండల విజయలక్ష్మి ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. స్వయంకృషితో తన ఇద్దరు పిల్లలను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దుతూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విజయలక్ష్మి సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# హైడ్రాపై భూ కబ్జాదారుల తప్పుడు ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(ప్రజా జ్యోతి )** హైడ్రా పై భూ కబ్జాదారుల తప్పుడు ప్రచారం ఖండించండి పర్యావరణ పరిరక్షణకై పునాదులు వేద్దాం కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ సయ్యద్ రషీద్ గూడవరమ్మా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రీయ ఒబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడు మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజా పాలనలో భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ కోసం హైడ్రా ఏర్పాటుచేసి కమిషనర్ గా రంగనాధుని నియమించడం జరిగింది వీరి ఆధ్వర్యంలో హైదరాబాదులోని చెరువు కుంటలు పార్కులు ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడుటకు ఒక ప్రణాళిక ప్రకారం ముందు సాగుతున్నారని రోడ్ల పైన ఇండ్లలోకి మురుగునీరు నిలువకుండా ప్రజల మధ్య పని చేస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై భూ కబ్జాదారులు భూ బకాసురులు కుట్రలు పన్నుతున్నారని అన్నారు భూకబ్జాదారుల కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం హైడ్రా కమిషనర్ కు ప్రజల పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ మాజీ కో ఆప్షన్ కౌన్సిలర్ సయ్యద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

# ఉజ్జాయని మహంకాళి బోనాల పండుగ ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి)** : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉజ్జాయని మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఆశనగర్ దాతి రమేష్ ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉజ్జాయని మహంకాళి అమ్మవారి బోనాలజాతర సందర్బంగా అమ్మవారిని అంగరంగ వైభవంగ అలంకరించి భక్తులకు ఆశీర్వచనం అందిస్తుందని ప్రతి సంవత్సరం శంశిగుడా పరిధిలో అమ్మవారి ఆషాఢమాస మూడవ ఆదివారం నిర్వహించడం జరుతుందని ఇందులో భాగంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిశులు తీసుకొని అమ్మవారి మొక్కులు చెల్లించుకోవడం జరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, రమేష్, సంగారెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం.. ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**షాద్‌నగర్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి ):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనం వద్ద శ్రీనివాస్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు నిర్వహిస్తున్న ఇలాంటి శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. శిబిరంలో మహిళలు, చిన్నారులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, చికిత్స సూచనలు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్ ముబారక్ అలీ ఖాన్, ఇసాక్, లైక్, సంగెం ఇబ్రహీం, మైబబ్, వైద్యులు డాక్టర్ శివానంద్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ అశ్విని, డాక్టర్ వి. రమ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.


# పాడి పశువులకు 'విషం'.. పసిపిల్లలకు క్యాన్సర్ ముప్పు!

రంగారెడ్డి జిల్లా సరిహద్దుల్లో యథేచ్ఛగా 'బీరు మాఫియా' దందా

నిబంధనలకు పాతర.. పొరుగు రాష్ట్రాల నుంచి బీరు వ్యర్థాల స్మగ్లింగ్

జిబి బేకర్స్ పరిసరాల్లో అడ్డా.. చోద్యం చూస్తున్న అధికారులు

పశువుల్లో వంధ్యత్వం, ప్రాణాపాయం.. నిద్రమత్తులో పశుసంవర్ధక, విజిలెన్స్ శాఖలు




**కొందుర్గు, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** స్పెషల్ కరస్పాండెంట్...... పచ్చని పల్లెల్లో పాడి రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొందరు అక్రమార్కులు మృత్యువును విక్రయిస్తున్నారు. పశు గ్రాసం ముసుగులో పొరుగు రాష్ట్రాల నుంచి 'విషాన్ని' దిగుమతి చేస్తూ పశువుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పశువులకే కాదు, ఆ ఆవులు, గేదెలు ఇచ్చే పాలు తాగే పసిపిల్లల ప్రాణాలకు క్యాన్సర్ ముప్పును తెచ్చిపెడుతున్న ఈ 'బీరు మాఫియా' దందా రంగారెడ్డి జిల్లా కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాల సరిహద్దుల్లో యథేచ్ఛగా సాగుతోంది. కోట్లు కొల్లగొడుతున్న అక్రమ దందా తీరు మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లోని బీరు తయారీ కేంద్రాల నుంచి వెలువడే ప్రమాదకరమైన వ్యర్థాలను (దీతీవషవతీం' ూజూవత్ +తీఖఅఅ - దీూ+) భారీ లారీల్లో ఇక్కడికి తరలిస్తున్నారు. వారానికి రెండు, మూడు సార్లు వందల టన్నుల కొద్దీ ఈ వ్యర్థాలు సరిహద్దులు దాటుకుని వస్తున్నా ఎక్కడా తనిఖీలు లేవు. కేవలం ఒక మొక్కుబడి "జీఎస్టీ" బిల్లును చూపుతూ, సేల్స్ ట్యాక్స్ అధికారుల కళ్లుగప్పి కోట్లాది రూపాయల పన్ను ఎగవేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు , చౌదరిగూడ పోలీస్ స్టేషన్ల సరిహద్దులు ముగిసే ప్రాంతంలో.. జిబి బేకర్స్ సమీపంలో ఈ లారీలు అక్రమంగా అన్‌లోడ్ అవుతున్నాయి. దర్జాగా వాటిని చిన్న వాహనాల్లోకి మార్చి, పాలు ఎక్కువగా ఇస్తాయనే ఆశ చూపుతూ స్థానిక రైతులకు పశుగ్రాసంగా అంటగడుతున్నారు. పశువుల పాలిట 'స్లో పాయిజన్'.. పసిపిల్లల పాలిట మృత్యుపాశం!తాత్కాలిక లాభాల కోసం పశువులకు మేతగా ఇస్తున్న ఈ కుళ్ళిన బీరు వ్యర్థాలు ఎంత ప్రమాదకరమో పశు వైద్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల జరిగే శాస్త్రీయ నష్టాలు భయానకంగా ఉన్నాయి:

రోజుల తరబడి లారీల్లో రవాణా అయ్యే ఈ వ్యర్థాల్లో తేమ కారణంగా అత్యంత ప్రమాదకరమైన ఫంగస్ ఏర్పడుతుంది. ఈ విషతుల్యమైన వ్యర్థాలను తిన్న పశువుల పాల ద్వారా ఆ విషం మనుషులకు చేరుతుంది. ఆ పాలు తాగే పసిపిల్లల్లో క్యాన్సర్, కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం తీవ్రంగా ఉంది. దానితోపాటుగా ఆల్కహాల్ అవశేషాల వల్ల పశువులు ఈ కుళ్ళిన దానాకు బానిసలవుతున్నాయి. బయట పచ్చగడ్డి మేయకుండా వీటి కోసమే పరుగులు తీస్తూ రోగనిరోధక శక్తిని కోల్పోతున్నాయి. ఇవే కాకుండా నిరంతరం ఈ వ్యర్థాలు తినడం వల్ల పశువుల హార్మోన్ల వ్యవస్థ కుప్పకూలిపోతుంది. ఫలితంగా అవి శాశ్వతంగా గర్భం దాల్చే శక్తిని కోల్పోయి, పాడి పరిశ్రమకే పనికిరాకుండా పోతాయి. పులిసిపోయిన ఈ పదార్థాల వల్ల కడుపులో ఆమ్ల స్థాయిలు పెరిగిపోయి పశువులు జీర్ణకోశ వ్యాధులకు గురై ప్రాణాలు వదులుతున్నాయి.

**అధికారులు.. కళ్లున్నా చూడలేని దుస్థితి**

రెండు పోలీస్ స్టేషన్ల పరిధుల మధ్య ఇంత పెద్ద ఎత్తున అక్రమ దందా బహిరంగంగా సాగుతున్నా.. పోలీసులు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద రవాణాను అడ్డుకోవాల్సిన విజిలెన్స్ అధికారులు, పన్నులు వసూలు చేయాల్సిన కమర్షియల్ ట్యాక్స్ అధికారులు గాఢ నిద్రలో ఉన్నారు. అత్యంత దారుణం ఏమిటంటే.. పశువుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నా, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నా పశుసంవర్ధక శాఖ కనీస పర్యవేక్షణ చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**తక్షణమే దాడులు జరగాలి.. కలెక్టర్ స్పందించాలి!**

ఇప్పటికైనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడాలి. తక్షణమే స్పందించి ఈ 'బీరు మాఫియా'పై ఉక్కుపాదం మోపాలని స్థానికులు, రైతులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిబి బేకర్స్ పరిసరాల్లోని అక్రమ డంపింగ్ యార్డులపై దాడులు నిర్వహించి, వాటిని సీజ్ చేయాలి. అమాయక రైతులను, పశు సంపదను, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేనిపక్షంలో ఒక భారీ ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# శాంభీపూర్ మహంకాళి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలోని శాంభీపూర్‌లో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో, శాంతి--సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీసరి మహేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్, ఆర్కల విజయ్ గౌడ్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంచార్జ్ కొలన్ రాజశేఖర్, యాది రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శాంభీపూర్ మహేందర్ యాదవ్, శంకర్, సత్తయ్య, హన్మంత్, సిరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డి సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**కొత్తూర్ ఆగష్టు 02 (ప్రజా జ్యోతి)** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పై పారదర్శకంగా విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.ఆదివారం కొత్తూరు పోలీస్ స్టేషన్లో నూతన సీఐ నాగార్జున రెడ్డిని,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసిలు రాజేందర్ గౌడ్,కృష్ణయ్య, బ్యాగరీ యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కర్రోల్ల లక్ష్మయ్య, సాకలి సుధాకర్,మొర్ర శంకర్ రెడ్డి,మేకల రాఘవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# భీమారం బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్.. అమ్మవారికి ప్రత్యేక పూజలు



**షాద్‌నగర్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి ):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం భీమారం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా భీమారం గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గీత వీరేశం, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు రవి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దశరథ్, నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, లోకేష్, బాలరాజు, బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# సాయిబాబా కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో విజయం సాధించిన అంతటి బిక్షపతి గౌడ్ ఫ్యాన్స్ సింబల్





**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి):** సాయిబాబా కాలనీలో సంక్షేమ సంఘం ఎన్నికలను అడక్ కమిటీ సభ్యులు రత్నం,కొమురయ్య, అంజయ్యగౌడ్,సత్తిరెడ్డి,ప్రమోద, ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది,కాలనీ సంక్షేమ సంఘం మొత్తం ఓట్లు 352 ఉండగా 334 ఓట్లు పోలైనట్లుగా అడక్ కమిటీ తెలియజేసింది ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలయ్యి మధ్యాహ్నం మూడు గంటలకు ఓటింగ్ ప్రక్రియలు ముగింపు జరిగింది అనంతరము తిరిగి నాలుగు గంటల నుండి ఓట్ల లెక్కింపు మొదలయ్యి పూర్తయ్యే వరకు కొనసాగుతుందని అడక్ కమిటీ సభ్యులు తెలియజేశారు పోటీలో రెండు వర్గాలు గోలి వెంకటరెడ్డి, సౌల్లా సురేష్ అధ్యక్ష కార్యదర్శులుగా కత్తెర గుర్త ఎంచుకొని పోటీలో దిగారు అలాగే అంతటి బిక్షపతి గౌడ్ పాము సుబ్బారెడ్డి అధ్యక్ష కార్యదర్శులుగా ఫ్యాన్ గుర్తును ఎంచుకొని పోటీలో నిలబడ్డారు పోటీల్లో సుమారు 15 రోజుల నుంచి నిత్యం ప్రచారం చేస్తూ ఎవరికి వారే నెగ్గడానికి ప్రయత్నం చేశారు, పోల్ ఆయన ఓట్లు ను లెక్కించగా 204 ఫ్యాన్ కు 125 ఓట్లు కత్తెర గుర్తుకు వచ్చాయి, వల్యూలెస్ ఓట్లు 5 కమిటీ అడక్ కమిటీ ఫ్యాన్ గుర్తు 79 ఓట్ల మెజారిటీతో గెలిచినట్టుగా ప్రకటించారు ఈ సందర్భంగా కాలనీవాసులు అండ్ గుర్తు అంతటి బిక్షపతి గౌడ్ కు పాము సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు

# చిలుకానగర్ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి మరో అడుగు.



**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి)** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బి బ్లాక్ న్యూ రాంనగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ మాస ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సమస్యను పరిశీలించి, అతి త్వరలోనే కొత్త డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి నవీన్,బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు రాగిరి జ్ఞానేశ్వర్ బాలరాజు సురేష్ , అవినాష్ యాదవ్,నబీ తదితరులు పాల్గొన్నారు.

# నీటి బొట్టు ఉంటే ఒట్టు!

తాండూరు బస్ డీపోలో మంచినీటి సమస్య
ప్రయాణికులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు
ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ ఉద్యోగులకు తప్పని తిప్పలు
మంచినీటి సమస్య పరిష్కారానికి అధికారుల నిర్లక్ష్యం





**తాండూరు, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టీసీ డీపోతో పాటు బస్టేషన్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. బస్టేషన్‌కు ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఇతర ప్రాంతాల నుంచి పలు వ్యాపారాల నిమిత్తం, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు, అలాగే ఆర్టీసీ ఉద్యోగులు ఇక్కడికి వస్తుంటారు. వారికి తాగునీరు అందుబాటులో లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. బస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యాలు సరిగా పనిచేయకపోవడంతో ప్రయాణికులు బయట దుకాణాల్లో నీటి బాటిళ్లు కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా చూసిన కొందరు ప్రయాణికులు బయట లభించే మంచినీటి బాటిల్స్ సైతం కొనుగోలు చేయాలన్న అవి కూడ కల్తీ నీటిని నింపి విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు కనీస అవసరమైన స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులో ఉంచేలా సంబంధిత ఆర్టీసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, బస్టేషన్‌లో శాశ్వత మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా బస్సు డిపోలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులలో మహిళలు, పురుషులు సైతం మధ్యాహ్నం భోజనం సమయంలో తాగడానికి మంచి నీళ్ల కోసం రోడ్డుపైకి పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. మరి మహిళలకు ఏ విధమైన ఇబ్బంది అవుతుందో చెప్పనవసరం లేదు. ఇంత జరుగుతున్నా కూడా ఆర్టిసి అధికారులు స్పందించకపోవడం మూర్ఖత్వానికి నిదర్శనమనేది స్పష్టంగా కనిపిస్తుంది. సుమారుగా 8 నుండి 10 గంటల పాటు విధులు నిర్వహించి అలసిపోయిన ఆర్టీసీ ఉద్యోగులు కాస్త మంచినీళ్లు తీసుకోవాలన్న డిపోలో నీటిబొట్టు దొరకడం కష్టంగా మారింది.

# బోనమెత్తిన బషీరాబాద్





ఘనంగా పోచమ్మ--రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకలు
-ప్రత్యేక పూజలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేష్ మహారాజ్
-మాజీ జడ్పిటిసి రాకేష్ మహారాజ్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్

**బషీరాబాద్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ, రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పీటీసీ రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలను విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ బోనాల పండుగలో చిన్నారులను పోతురాజు వేషాదరంలతో ప్రత్యేకత ఆకర్షణీయంగా బోనాల ఊరేగింపులో పాల్గొనడం జరిగింది. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, శివకుమార్, జయరాం చారి పూజారి, పవన్ ఠాకూర్, సాయిల్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, రాము నాయక్, రఘు, శేఖర్ గౌడ్, డిసిమహేష్, అనూప్, శేఖర్ సార్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల శ్రమకు ఇదేనా ప్రతిఫలం?
# ఎం టి ఎ ఆర్ యాజమాన్యంపై కార్మికుల ఆగ్రహం

కంపెనీ అభివృద్ధికి మేమే బలమైన పునాది మేమె
మా హక్కుల సాధన కోసమే ఈ పోరాటం అంటూ కార్మికుల స్పష్టీకరణ



**బాలానగర్, అగస్ట్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఎం టి ఎ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ ఓ యు పరిశ్రమలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికుల ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ స్టేట్ ఫిక్స్ టర్మ్ అండ్ నాన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలో కొందరు కార్మికులు 18 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తున్నప్పటికీ ఫిక్స్ టర్మ్ పేరుతో వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకుండా యాజమాన్యం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని అన్నారు. పదేళ్లకు పైగా సేవలందించిన కార్మికులను కూడా పర్మినెంట్ చేయకుండా పని భారం పెంచుతూ, వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. బోనస్ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన బోనస్‌ను కూడా చెల్లించకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఉత్పత్తిలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికులకు "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. అదనపు పని చేయించుకుని చట్టప్రకారం డబుల్ వేతనం ఇవ్వాల్సిన చోట సింగిల్ వేతనం మాత్రమే చెల్లిస్తూ, పని ప్రదేశాల్లో వేధింపులు, ఒత్తిళ్లు పెంచుతున్నారని తెలిపారు. అయితే, తాము కంపెనీకి వ్యతిరేకులు కాదని, ఉత్పత్తికి (ప్రొడక్షన్‌కు) కూడా ఎలాంటి ఆటంకం కలిగించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎం టి ఎ ఆర్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని కార్మికులందరూ కోరుకుంటున్నారని, ఆ అభివృద్ధికి తమ చెమట, శ్రమ, అంకితభావంతో ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్మికులకు న్యాయం జరగాలన్నదే తమ పోరాటం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఆందోళన కంపెనీకి వ్యతిరేకంగా కాదు... కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసమే అని స్పష్టం చేశారు. ఈరోజు పరిశ్రమ ఈ స్థాయికి ఎదగడానికి కార్మికుల కష్టం, నైపుణ్యం, త్యాగమే ప్రధాన కారణమని, అలాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. గత నాలుగు రోజులుగా కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, చట్టబద్ధమైన బోనస్ చెల్లించడం, అదనపు పనికి డబుల్ వేతనం ఇవ్వడం, పని ప్రదేశాల్లో వేధింపులకు ముగింపు పలకడం వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కీలుకాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, లింగస్వామి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్, స్వామి, హరినాథ్, కార్మిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోసిన్, సింహాచలం, పరమేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ హ్యాపీ పెట్స్ డే



**హైదరాబాద్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్‌లోని జిగ్లీ పెట్ కేర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో జిగ్లీ పెట్ కేర్ ఆధ్వర్యంలో మూడో ఇంటర్నేషనల్ హ్యాపీ పెట్స్ డే(ఐహెచ్పీ) ఘనంగా నిర్వహించినట్లు జిగ్లీ పెట్ కేర్ సీఈఓ సౌరభ్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉచిత పెట్ హెల్త్ చెకప్‌లు, వెటర్నరీ సలహాలు, వెల్‌నెస్ కన్సల్టేషన్లు, పెట్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ నిర్వహించగా 'లైఫ్ ఈజ్ సింప్లీ, అన్‌డినైయబ్లీ బెటర్ టుగెదర్' థీమ్‌తో పెట్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. ముందస్తు పెట్ ఆరోగ్య సంరక్షణ, 24 గంటల వెటర్నరీ సేవల విస్తరణకు సంస్థ కట్టుబడి ఉందన్నారు. టికెట్ విక్రయాల ద్వారా సమీకరించిన రూ.6 లక్షలను జిగ్లీ ఫౌండేషన్ కు అందజేసి వీధి కుక్కల టీకాలు, డీవార్మింగ్, రెస్క్యూ, దత్తత కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 15కిపైగా నగరాల్లోని 35 కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో 2,500కు పైగా పెంపుడు జంతువులు, 3,500 మందికి పైగా పెట్ పేరెంట్స్ పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు

బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్, నేడు న్యూస్:** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం 5వ వార్డు గాంధీనగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి-సమృద్ధులతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు నాయకులు, మహిళా భక్తులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

# 9 మంది బాలింతలకు బీఎమ్ఆర్ కిట్ పంపిణీ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి సతీష్ కుమార్





**బషీరాబాద్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేరుపైన 9మంది బాలింతలకు కిట్ల పంపిణీ నిర్వహించిన మైల్వార్ గ్రామస్తులం అందరం కలిసి కట్టుగా ప్రతి నెల బాలింత కిట్లు ఇవ్వడం జరుగుతుంది ఆదర్శ గ్రామం అయినటువంటి మా మైల్వార్ గ్రామంలో పుట్టిన పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మా వంతు సహాయంగా ఈ కార్యక్రమం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగిశెట్టి సతీష్ కుమార్ వార్డ్ మెంబర్ వినోద్ కుమార్ ఉమేష్ రాజు హనుమంతు ఈ రాజు ప్రభు లింగం కుర్వ శేఖర్ నాగప్ప వెంకటప్ప లాలప్ప దశరథ్ బాల గంగాధర్ పెంటప్ప పకీరప్ప నెంబర్ శామప్ప ఆకాష్ఏఎంసీ డైరెక్టర్ సుజాతరాణమ్మ అనిత లక్ష్మి చంద్రకళ కుర్వ శివమ్మ అశోక్ బస్వరాజ్ భరత్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

# స్నేహానికి సంబరం... హైదర్‌నగర్‌లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

ఎస్ఎల్వి ప్రో బ్యాడ్మింటన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు




**కూకట్ పల్లి, అగస్ట్ 02 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎల్వి ప్రో బ్యాడ్మింటన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఆదివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. స్నేహబంధాల విలువను చాటిచెప్పేలా సభ్యులందరూ ఒకేచోట చేరి ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహం అనేది జీవితాంతం నిలిచే అపురూపమైన బంధమని, కష్టసుఖాల్లో అండగా నిలిచే నిజమైన స్నేహితులే మనిషికి అసలైన ఆస్తి అని పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మీయ సమావేశాలు పరస్పర విశ్వాసాన్ని, అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సమాజంలో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. వేడుకల్లో పాల్గొన్న సభ్యులు స్నేహానికి ప్రతీకగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో విష్ణు యాదవ్, అజయ్ చింతల, చంద్రశేఖర్, కేశవరావు, సాయి, నరేష్, నరహరి, రమేష్, నాగరాజు యాదవ్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం రుక్కమ్మకు భీమ్ భరత్ ఘన నివాళి

**దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసిన నాయకులు**

**పట్నం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**మొయినాబాద్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి వారి మాతృమూర్తి శ్రీమతి పట్నం రుక్కమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమంలో భీమ్ భరత్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుక్కమ్మ గారి సేవలను, ఆమె కుటుంబ విలువలను నాయకులు స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి భీమ్ భరత్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రుక్కమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమె సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అవురం విక్రమ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మానయ్య, వెంకటాపురం మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, దయానంద్ గౌడ్, బిక్షపతి, శ్రీశైలం, ఎం.డి. పాషా, మండల సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్నం రుక్కమ్మ గారికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం గంభీర వాతావరణంలో నిర్వహించబడింది,

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు పనులు

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగితంమన్మోహన్ గౌడ్.**







**మోమిన్ పేట ఆగస్టు 2, (ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల్లో టేకులపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన సుద్దోడ్కతాండ, లో ఇచ్చిన హామీ మేరకు ఫార్మేషన్ రోడ్డు పనులను సొంత నిధులతో టేకులపల్లి గ్రామము నుండి సుద్దోడ్కా తాండకు వెళ్లే దారి లో అర కిలోమీటర్ రోడ్డు పనులనుఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగితం మన్మోహన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి సుద్దోడ్కా తాండా ప్రజలు, రైతులు, విద్యార్థులు అనేక వ్యయ ప్రయాసలకు గురవుతూ టేకులపల్లి గ్రామానికి ప్రతినిత్యంవస్తుండేవారు. కొన్ని సందర్భాల్లో అనారోగ్యానికి గురైన వ్యక్తి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని ,ఇలాంటి సంఘటనలు తమ దృష్టికి రాగా తమ హృదయము చలించి ఎట్టి పరిస్థితుల్లో తాండ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు రోడ్డు సౌకర్యము కల్పిస్తానని తాండవాసులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్నారు. రోడ్డు వేసేందుకు దళిత పట్టదారులకు, ప్రత్యామ్నాయంగా దళిత రైతులకు రాజు, చంద్రయ్య, నాగేష్, దప్పు మల్లేష్,లకు మిగతావారికి భూమి ఇప్పిస్తామని తెలంగాణ రాష్ట్ర శాసనసభాది పతి,గడ్డం ప్రసాద్ కుమార్ తో ప్రత్యేకంగా దళిత రైతులతో మాట్లాడించి వారికి ప్రత్యామ్నాయంగా భూమి ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో, మోమిన్ పేట తాహసిల్దార్ మునీరుద్దీన్ తో స్పీకర్ మాట్లాడగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తాహసిల్దార్ అన్నారు. దీంతో దళిత రైతులు సంతోషించి పట్టా భూమి ని రోడ్డుకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో మన్మోహన్ గౌడ్ ముందుకు వచ్చి తాండావాసుల ప్రజల చిరకాల వాంఛ నెర వేర్చారు. దీని ద్వారా తండావాస ప్రజలు టేకులపల్లి గ్రామానికి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా మార్గం సుగమం,అయిందని తాండ ప్రజలు, బివిద్యార్థులు మహిళలు పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు., ఓటమిని అంగీకరించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తూచ తప్పకుండా నెరవేర్చాడు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అండదండలతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు ప్రారంభించారు. ప్రతినిత్యం టేకులపల్లి గ్రామానికి సుమారు 50 మంది విద్యార్థులు పాఠశాలకు, రేషన్ బియ్యం కోసం, టేకులపల్లి గ్రామానికి ప్రతినిత్యం వస్తుంటారు, అలాగే అర్హులైన లబ్ధిదారులందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని, ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించేందుకు కృషి చేస్తానని మన్మోహన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నే వెంకటేశం యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నరేందర్ గౌడ్, పాండు, ఫయాజ్, సద్దాం, ఫిరోజ్, సీనియర్ నాయకులు కొండాపురం మహబూబ్అలి,ఎగ్బాల్ జలీల్ ,ఆర్ శ్రీనివాస్, బి అశోక్, టి ప్రఘోప్, బాబు నాయక్, దీప్లా నాయక్, ప్రశాంత్, టేకులపల్లి సీనియర్ నాయకులు శ్రీకాంత్ బబ్లు, రామావత్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు తదితరులు

# సిపిఐ కాలనీలో ఘనంగా బోనాల సంబరాలు

**ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు**





**చేవెళ్ల, ఆగస్టు 2(ప్రజా జ్యోతి)**: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని సిపిఐ కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని డప్పు దరువులు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల చప్పుళ్లు, మహిళల బోనాలతో కాలనీ అంతా ఆధ్యాత్మికతతో కళకళలాడింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొని బోనాల సంబరాలను మరింత వైభవోపేతం చేశారు. ఈ వేడుకలకు చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్ శైలజ అగిరెడ్డి, నాయకులు కృష్ణ నాయక్ తదితరులు హాజరై పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..”బోనాల పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతికి ప్రతీక. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రతి ఇంట సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను. ప్రజలంతా ఐకమత్యంతో ఇలాంటి సంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం” అని అన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సిపిఐ కాలనీ యూత్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయాలి

**ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా పోరాడాలి**

**ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి**





**చేవెళ్ల ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్లలోని సాయి చైతన్య హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఎస్టీయూ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు బలహీనపడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీఓ నంబర్--25ను సవరించి, 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని, ఈ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ డీఏలు, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని కోరుతూ, హామీలు నెరవేర్చకపోతే ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు దుగ్గి గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, రంగారెడ్డి

# పలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం ,గజ్జల నాగేష్



**బోయిన్ పల్లి, ఆగస్టు 02.(ప్రజా జ్యోతి):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వెజిటేబుల్ మార్కెట్ హమాలి యూనియన్, బోయిన్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహంకాళి బోనాల జాతర 35వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం పలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, కూకట్‌పల్లి బీఆర్ఎస్ మెంబర్‌షిప్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గజ్జెల నాగేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హమాలి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాజన్నతో పాటు యూనియన్ సభ్యులు ముద్దం నర్సింహ యాదవ్‌ను ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం పలహారం బండి ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ,శ్రీ మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలతో జాతర వేడుకలు విజయవంతంగా కొనసాగాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రవి సేట్, సంపత్, ఐలేష్, హమాలి యూనియన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసిన ఓ బి సి మేడ్చల్ జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్



**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీజేపీ సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్ నియమితులైన సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను ఓబీసీ జిల్లా అధ్యక్షులు జే. కె. శేఖర్ యాదవ్ తో కలిసి మర్యాదపూర్వకం గా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తూ, ఓబీసీ వర్గాల సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సేవలందించాలనిలి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ కమిటీ సభ్యులు, జాయింట్ స్పోక్స్ పర్సన్ ఉలుగొండ నారాయణదాసు, సెక్రటరీ పిసరి శంకర్, రాజేందర్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ సబిత యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైనట్టువంటి ఓబీసీ మోర్చా సభ్యులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(ప్రజా జ్యోతి )**మేడ్చల్ --మల్కాజ్‌గిరి ఓబీసీ మోర్చా అధ్యక్షులు జేకే శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారి నివాసంలో నూతనంగా ఎన్నికైన వివిధ ప్రాంతాల ఓబీసీ మోర్చా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేకే శేఖర్ యాదవ్ నూతన నాయకులను ఎంపీ పరిచయం చేయగా, నాయకులు ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతం, ప్రజా సేవ, పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసానికి అనుగుణంగా ప్రతి నాయకుడు సేవాభావంతో పనిచేయాలని, పార్టీ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పూసపల్లి ముత్తయ్య పదవి విరమణ కార్యక్రమం లో

## ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ నాగరాజు పోలీసు బృందం





**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పూసపల్లి ముత్తయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ శాఖలో 37 సంవత్సరాలకు పైగా నిజాయితీ నిబద్ధత, క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో ప్రజలకు విశిష్ట సేవలందించి గౌరవప్రదం గా పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయనతో కలిసి సేవలందించిన బ్యాచ్‌మేట్స్, బంధువులు, ఆత్మీయ మిత్రులు, ప్రత్యేకంగా ఆయనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. నాగరాజు రిజర్వ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్,ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది ఇతర ఆహ్వానితులు హాజరై ముత్తయ్య విశిష్ట సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.ముత్తయ్య తన ఉద్యోగ జీవితమంతా కర్తవ్యనిష్ఠ, నిజాయితీ, వినయం, అంకితభావంతో సేవలందించి సహచరులకు, యువ పోలీసు అధికారులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ఆయన పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, ప్రశాంతత, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము."పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమే సేవాస్ఫూర్తికి కాదు. మీ నిజాయితీ, క్రమశిక్షణ, సేవా తపన ఎల్లప్పుడూ అందరికీ స్ఫూర్తిదాయకంగానే నిలుస్తాయి."

# నందినగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత

- జన్మదినం సంబంధించిన బర్త్ డే ఫ్రేమ్ అందజేత
- పూరీ తీరాన సైకత శిల్పంను ఏర్పాటు చేసిన చిర్రా రవీందర్ యాదవ్
- సైకత శిల్పం చిత్ర పటాన్ని కేటీఆర్ కి అందించిన చిర్రా రవీందర్ యాదవ్
- రవీందర్ యాదవ్ పై ప్రశంసలు కురిపించిన వర్కింగ్ ప్రెసిడెంట్
- శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చ
- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం
- శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా

**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ నందినగర్ లోని ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలిశారు.మర్యాదపూర్వక సమావేశంలో కేటీఆర్ కి సైకత శిల్పంతో కూడిన చిత్ర పటాన్ని అందించారు.కేటీఆర్ జన్మదినం సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ పూరీ తీరాన సైకత శిల్పాన్ని ఏర్పాటు చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. అందుకు సంబంధించిన ఫోటో ఫ్రేమ్ ను కేటీఆర్ కి అందించారు. ఫోటో ఫ్రేమ్ తో పాటు సైకత శిల్పం విషయాలను వివరించారు.ఈ సందర్భంగా కేటీఆర్,చిర్రా రవీందర్ యాదవ్ పై ప్రశంసలు కురిపించారు. బాగుందని కితాబిచ్చారు. అలాగే శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలను సైతం చర్చించారు. పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో భారాసను గెలిపించుకొని తీరుతామన్నారు. ఎంత మంది నేతలు పార్టీలు మారినా భారాసకు తిరుగులేదని, యువ నాయకత్వంతో ముందుకు సాగుతున్నామని, జెన్ జీ ఆశయాలకు అనుగుణంగా బలోపేతం జరుగుతుందని వెల్లడించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామని ఆయన వెల్లడించారు.



# రామకృష్ణపురంలో విజయవంతమైన రక్తదాన శిబిరం

**తలకొండపల్లి,ఆగస్టు 02 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలం రామకృష్ణపురంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ (డిస్ట్రిక్ట్ 320ఏ) ఆధ్వర్యంలో దివంగత జి.అంజి రెడ్డి స్మారకార్థం ఆదివారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరాన్ని లింగారావుపల్లి సర్పంచ్ లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ మిట్టపల్లి సునంద అంజయ్య,లయన్ జూలూరి రమేష్,లయన్ బండెల రామచంద్ర రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మనిషి ప్రాణాన్ని కాపాడే అత్యంత విలువైన దానం రక్తదానం అని అన్నారు.రక్తదానం అత్యున్నత మానవ సేవ అని,ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అవసరమైన వారికి ప్రాణదాతగా నిలవాలని పిలుపునిచ్చారు.దివంగత జి.అంజి రెడ్డి జీవితకాలంలో ఎన్నోసార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని,వారి సేవా స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.లయన్స్ సభ్యులు రక్తదానం మహాదానం ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు జీవదానం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ప్రతి ఆరోగ్యవంతుడు ఏడాదికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని కోరారు.శిబిరంలో యువత స్వచ్ఛంద రక్తదాతలు విశేషంగా స్పందించి 40 మంది రక్తదానం చేశారు..రక్తదానం చేసిన ప్రతి వ్యక్తి ఒక ప్రాణాన్ని మాత్రమే కాదు ఒక కుటుంబానికి కొత్త ఆశను అందిస్తాడు అని పిఆర్ఓ పాషా తెలిపారు.ఈ కార్యక్రమానికి క్యాంప్ చైర్మన్ లయన్ పి.అంజి రెడ్డి నాయకత్వం వహించారు.లయన్స్ క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి,రంజిత్ రెడ్డి,కోటి రెడ్డి,యువత,మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# జ్ఞాపకాల జల్లు.. స్నేహబంధాల సందడి..!

- శంకరపల్లి జడ్‌పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- గురువులను ఘనంగా సత్కరించిన శిష్యులు..
- రెండు దశాబ్దాల తర్వాత కలిసిన విద్యార్థులు





**చేవెళ్ల, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకరపల్లి జడ్‌పీహెచ్ఎస్‌లో 2006--07 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల అనంతరం ఒకేచోట కలుసుకున్న సహపాఠులు బాల్యస్మృతులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు.ఒకప్పుడు కలిసి కూర్చున్న తరగతి గదులు, ఆడుకున్న పాఠశాల మైదానం, ఉపాధ్యాయుల బోధనలు, స్నేహితులతో గడిపిన మధురానుభూతులను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనందం, ఆత్మీయత, చిరునవ్వులు, భావోద్వేగాలతో సమ్మేళనం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయుడు బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, శ్రీశైలం, అంజయ్య, సత్యనారాయణ, పెంటయ్య, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీదేవి, అంబిక, కిషన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమ జీవితాలకు పునాది వేసిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. గురువులు కూడా తమ శిష్యులు వివిధ రంగాల్లో స్థిరపడటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. 2006--07 విద్యాసంవత్సరానికి చెందిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సరదా ఆటలు, అనుభవాల పంచుకోలు, జ్ఞాపకాల ముచ్చట్లు, ప్రేరణాత్మక ప్రసంగాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "కాలం మారినా.. స్నేహం మారదు.. గురువుల బోధనలు జీవితాంతం మార్గదర్శకమే" అని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బిపల్లిలో ఘనంగా మహంకాళి బోనాలు.

## బోనమెత్తిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

**కొత్తూర్ ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** కొత్తూర్ మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో మహంకాళి మాత బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలలో మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ యేడు వర్షాలు బాగా కురుసి పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో మహిళలు, యువతీ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో నిర్వహించిన శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూన శ్రీశైలం గౌడ్ ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నరు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ ముదిరాజ్, 296 డివిజన్ ప్రెసిడెంట్ జక్కుల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్, ఉదయ్ గౌడ్, బాల్ రెడ్డి, నవీన్ గౌడ్, ఆకుల మల్లేష్, కావలి శివకుమార్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల,ఆగస్టు2,(ప్రజాజ్యోతి):** రామంతాపూర్, శ్రీనగర్ కాలనీలోని భారత్ నగర్లో అత్యంత వైభవంగా జరిగిన రేణుకా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరిపై ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అరుణ్ పటేల్ తో పాటు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంగ శోభా,మెంగ రవి, అరుణ్ సాయి, యస్ రామ్ రెడ్డి,రాపోలు శ్రీనివాస్ కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలాజీ ఎంక్లేవ్ ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ లో బన్నాల





**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ లో కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి,ఓంకార్ సింగ్ వారి కాలనీ సభ్యులతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గత నెల బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పర్యటనలో భాగంగా కాలనీలోని పలు వీధుల్లో రోడ్డు సైడ్ చెత్తా చెదారాలు నిండిపోయి ఉన్న విషయాన్ని కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు తెలపడం జరిగింది.అందులో భాగంగా ఆదివారం బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏర్పాటు చేసి కాలనీ లోని పలు వీధుల్లో చెత్త మరియు గార్బేజ్ తొలగించడం జరిగింది. అదేవిధంగా బాలాజీ ఎంక్లేవ్ పార్క్ మరియు నార్త్ కళ్యాణ్ పూరి ఎంట్రన్స్ లో గార్బేజ్ నిండిపోతున్న విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది, అందులో భాగంగా బాలాజీ ఎంక్లేవ్ నార్త్ కళ్యాణ్పురి వారి సౌజన్యంతో కెమెరాలను ఏర్పాటు చేయిస్తామని మాజీ కార్పొరేటర్ తెలపడం జరిగింది కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గుమ్మకొండ వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్, కమిటీ సభ్యులు రమణ గుప్తా, టీజీ వెంకటేష్ డి.శంకర్, సిహెచ్ ప్రవీణ్ రావు, శరభయ్య, శ్రీనివాస చారి, డి వరప్రసాద్, పి సిద్దేశ్వర రావు గౌతమ్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

## హ్యాండ్లూమ్ ఎక్స్పో

**ఉప్పల్,ఆగస్టు2,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో హ్యాండ్లూమ్ ఎక్స్పో సందర్భంగా ఆదివారం హరిణి శిష్య బృందం కర్ణాటక గాత్ర కచేరి అలరించింది. శాన్వి, సూర్య , కృతిక, ఆధ్య, చైత్ర, అయాన్, లు ఆలపించారు. వీరికి మృదంగ సహకారం స్పందన వయోలిన్ ధనంజయ సహకరించారు. బాంగ్లాదేశ్ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారుని కుమారి ఫర్జానా యస్మిం తన ప్రదర్శనలో బ్రహ్మాజలి, దేశ్ తిల్లాన అంశాలను యు ఎస్ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి కుమారి అంజనీ నందన తన ప్రదర్శనలో కీర్తనలు ప్రదర్శించి మెప్పించారు.



# బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

నిర్వహించిన గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా





**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం,నల్లగండ్ల డివిజన్ టి ఎన్ జి ఓ కాలనీ లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసి,ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

పామెన గేటు సమీపంలో ఘటన

కేసు నమోదు చేసి దర్యాప్తు



**చేవెళ్ల ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పామెన గేట్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండాల గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ (35) చేవెళ్లలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన హీరో ప్యాషన్ (౧+ 07 ౫ 2796) ద్విచక్ర వాహనంపై చేవెళ్ల నుంచి షాబాద్ వైపు వెళ్తుండగా పామెన గేట్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన వాహనం ఘటన అనంతరం పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి భార్య కుమ్మరి జ్యోతి ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాలను పరిశీలిస్తూ నిందిత వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి

వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు తొలగిస్తుండగా ఘటన



**చేవెళ్ల ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం రేగడి గణపురం గ్రామంలో కరెంట్ షాక్‌కు గురై ఓ రైతు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డే నరసింహులు (33) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడు రోజుల క్రితం గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం కూలిపోవడంతో దానిని సరిచేసే పనిలో భాగంగా విద్యుత్ తీగలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం ఉదయం ఆయన పరిస్థితి విషమించడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య వడ్డే హరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనం: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం బోనాల పండుగ ప్రారంభమైంది.ఈ సందర్భంగా గోపి నగర్ లోని చింతకింద రవీందర్ గౌడ్, గచ్చిబౌలి లోని సందీప్ రెడ్డి ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలకు హాజరైన, రాష్ట్రంలో మంచి వాతావరణం, వర్షాలు, కాలం కాలవని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి, సకల జనులు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించాను అని మీడియా ప్రతినిధులతో ఆయన అన్నారు.

# తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డికి మాతృ వియోగం





**తలకొండపల్లి,ఆగస్టు 02 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డికి ఆదివారం మాతృ వియోగం జరిగింది.వృద్ధాప్యంతో బాధపడుతూ కాసు శ్రీనివాస్ రెడ్డి యొక్క మాతృమూర్తి కాసు సీతమ్మ ఆదివారం మధ్యాహ్నం పరమపదించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగరావుపల్లి గ్రామానికి చేరుకొని కాసు సీతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు మృతురాలు కాసు సీతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేశారు.అనంతరం కాసు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,,ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,కిసాన్ సెల్ కాంగ్రెస్ నాయకులు దోమ మోహన్ రెడ్డి,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,అవంచ నర్సింహారెడ్డి,సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

# కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని సన్మానించిన

గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా




**కొత్తూర్ ఆగష్టు 02 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలానికి నూతనంగా వచ్చిన సీఐ నాగార్జున రెడ్డిని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..గ్రామములో అందరు కలిసిమెలిసి ఉండాలని,శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు,అనేలైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమాస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని సిఐ నాగార్జున రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,వార్డు సభ్యులు గట్టు చంద్రయ్య, మోడీ దర్శన్,మీసాల సదానందం,పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,మైలారం దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం

పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి)** :ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేటలో మైసమ్మ తల్లి దేవాలయం, శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయం, శ్రీ బీరప్ప స్వామి ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్ రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, రఘు, సంతోష్, వినయ్, రజనీకాంత్, ఎల్లారావు, సర్పంచ్ శ్రీను, రాజు, విజయలక్ష్మి, బాలరాజు, వాసు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్..333 మందిపై కేసులు

సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్ జి నరేందర్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్స్ ఏడిసిపి అడ్మి న్,జి నర్సటందర ఈ డ్రైవ్‌లో భాగంగా 333 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.269 ద్విచక్ర వాహనదారులు,11 ఆటోలు,51 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---262 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -50 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు.మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (27.07.2026 -- 01.08.2026) లో232 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.03 మందికి జరిమానా,జైలు శిక్ష,06 మందికి జరిమానా,సోషల్ సర్వీస్,223 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# పట్నం రుక్కమ్మకు ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు

దశదినకర్మలో పాల్గొన్న కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల మహేష్‌రెడ్డి తదితర ప్రముఖులు





**పరిగి, ఆగష్టు 02 (ప్రజాజ్యోతి):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ వారి దశదినకర్మ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహమూద్ అలీ తదితరులు హాజరయ్యారు. పట్నం రుక్కమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళులు అర్పించిన నాయకులు, పట్నం నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంగరంగ వైభవంగా మైసమ్మ బోనాల పండుగ

ఇంద్రనగర్ కాలనీ మహిళల భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ

మైసమ్మ బోనాల పండుగ పూజలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్





**-బషీరాబాద్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో మైసమ్మ బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మైసమ్మ బోనాల పండుగలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. డప్పు వాయిద్యాలు, భక్తిగీతాల మధ్య జరిగిన బోనాల ఊరేగింపు ఆకట్టుకుంది.కార్యక్రమంలో ఇంద్రనగర్ కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**మోమిన్‌పేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో వెలసిన శనీశ్వర ఆలయంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు శు క్లవర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ సంక్షేమ అధికారి ప్రశాంత్, సూపర్డెంట్ నర్సింలు మోమిన్ పేట ఎస్సీ హాస్టల్ వార్డెన్ తుల్జారాం, సిరిపురం హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా హుండీ లెక్కింపు - నిధుల తరలింపు..!?

జులై 17న హుండీ డబ్బులు మీడియాకు ప్రకటించకుండా తరలింపు

జహంగీర్ పీర్ దర్గాలో భారీ ఆర్థిక అక్రమాలు..?

రెండేళ్లుగా టెండర్ ప్రక్రియ నిలిపివేతపై అనుమానాలు

భక్తుల విరాళాల లెక్కలపై పారదర్శకత కోరుతున్న స్థానికులు

దర్గా నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తున్న కార్యనిర్వాహణాధికారి సత్తార్



**కొత్తూర్ ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి)** రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరొందిన హాజరత్ జహంగీర్ పీర్ దర్గా (జేపీ దర్గా)లో ఆర్థిక వ్యవహారాలపై పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా గత రెండేళ్లుగా దర్గా టెండర్ ప్రక్రియ నిర్వహించకపోవడం, ఇటీవల హుండీ లెక్కింపును ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమైంది.స్థానికుల కథనం ప్రకారం, ప్రతి సంవత్సరం దర్గా టెండర్‌కు రూ.2 కోట్లకు పైగా ధర పలుకుతుందని, అంతకుముందు ఒకసారి రూ.1.80 కోట్లకు, గత ఏడాది రూ.2.25 కోట్లకు పైగా టెండర్ వచ్చినట్లు చెబుతున్నారు. అయితే గత రెండేళ్లుగా టెండర్ నిర్వహించకుండా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోనే ఏడాదిన్నర వ్యవహారాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

హుండీ లెక్కింపుపై సందేహాలు స్థానికుల ఆరోపణల ప్రకారం, జులై 17న హుండీ లెక్కింపును మీడియా, దర్గా పెద్దలు లేదా స్థానిక ప్రజలకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించారని చెబుతున్నారు. ఆరు నెలల కాలానికి హుండీలో భారీ మొత్తంలో విరాళాలు ఉండే అవకాశం ఉన్నప్పటికీ, మొత్తం ఎంత వచ్చింది, ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయి అనే వివరాలు వెల్లడించలేదని ఆరోపిస్తున్నారు. దాదాపు కోటి రూపాయల వరకు నిధులు సమకూరినప్పటికీ ఎంత చూపించారనేది కార్య నిర్వహణ అధికారి సత్తార్ ఎవరికి చెప్పలేదు.

**పారదర్శకత కోరుతున్న భక్తులు**

భక్తుల విరాళాలతో కోట్ల రూపాయల ఆదాయం వచ్చే దర్గాలో నిధుల వినియోగంపై పూర్తి వివరాలు బహిరంగంగా ప్రకటించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. దర్గా అభివృద్ధి, నిధుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వచ్చినప్పటి నుండి దర్గా పై పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని కొందరు అంటున్నారు. దర్గా వ్యవహారాలను పూర్తిస్థాయిలో ఆయన సమీక్షించకపోవడం కూడా అక్రమాలకు తావిస్తుందని అంటున్నారు. దర్గా నిర్వహణ పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కొందరు స్థానిక నాయకుల మధ్య ఉన్న విభేదాలు తదితర గ్రూపులకు సంబంధించి మంచి భావన లేకపోవడంతో ఆయన కూడా దర్గా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని సమాచారం. తాజా ఆర్థిక అక్రమాలపై ఆయన కూడా ఇలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి. చాలాకాలంగా అయినా దర్గా నిర్వహణపై సమీక్ష నిర్వహించలేదు. కేవలం ఉర్సు అయినప్పుడు మాత్రమే ఆయన ప్రత్యక్షమవుతారని అపవాదు ఉంది.

**అధికారులపై ఆరోపణలు**

దర్గా కార్యనిర్వహణాధికారీ సత్తార్ తదితర సంబంధిత అధికారుల పనితీరుపై కూడా స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. దర్గా సమస్యలను పట్టించుకోవడం లేదని, నిధుల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి దర్గా వ్యవహారాలపై ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి, టెండర్ ప్రక్రియ, హుండీ లెక్కలు, నిధుల వినియోగంపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. దాదాపు 6 నెలల కాలంలో కోటి రూపాయలకు పైగానే హుండీలు నిండి ఉంటాయని అయితే దీని పట్ల పారదర్శకత లేదనీ కొందరు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత నెల 17న హుండీలను కొట్టి చప్పుడు కాకుండా తీసుకెళ్లిన స్థానిక అధికారి సహకారం పూర్తిస్థాయిలో ఉందని ఇందులో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని భక్తులు మీడియాకు సమాచారం అందిస్తున్నారు. మీడియాకు కూడా ఇలాంటి ప్రకటన జారీ చేయకపోవడం ఈ అనుమానాలకు తావిస్తోంది.

# ఆలయాలతో పాటు పచ్చదనాన్నీ పరిరక్షిద్దాం

అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి

మైసమ్మ ఆలయ ప్రాంగణంలో వేప మొక్క నాటకం



**చేవెళ్ల, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా పచ్చదనానికి నిలయాలుగా కూడా మారాలని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం గ్రామానికి చెందిన అల్లి రవి కిషోర్, అల్లి దయాకర్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేప మొక్క నాటే కార్యక్రమంలో సర్పంచ్ జుట్టు రామస్వామి పాల్గొని వేప మొక్కను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ..ఆలయాల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి ఆలయ ప్రాంగణం పచ్చదనంతో కళకళలాడేలా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావలి వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు నాగారం ప్రవీణ్ కుమార్, నాగారం బాలకృష్ణ, జుట్టు సుధాకర్, మైసమ్మ కమిటీ అధ్యక్షుడు దొడ్డ వెంకటస్వామి, అల్లి శ్రీశైలం, పాత్రికేయులు అల్లి ప్రవీణ్ కుమార్, చాకలి సుధాకర్, నడికుడె మహేందర్, చాకలి రాము, దుంస మహేందర్, గణపురం శేఖర్, పోస్టి నవీన్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడు పోస్టి కృష్ణ, ఉపాధ్యక్షుడు గణపురం తరుణ్, మాదారం విష్ణు, మంగళారం నాగేష్, బేగరి రంజిత్, తెలుగు మాణిక్యం, గణపురం ఆంజనేయులుతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రాజ్ జితేందర్ నాథ్‌కు ఆర్య వైశ్య సంఘం ఆహ్వానం



**అల్వాల్, ఆగస్టు 2 ప్రజా జ్యోతి** అల్వాల్ ఆర్య వైశ్య సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అమర శ్రీనివాస్ గుప్తా నాయకత్వంలో ప్రధాన కార్యదర్శి గొట్టి మధుసూదన్ గుప్తా, కోశాధికారి తొలుపునూరి రవి గుప్తా, కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ నెల ఆగస్టు 8 (శనివారం) ఓల్డ్ అల్వాల్‌లోని వి.బి.ఆర్. గార్డెన్‌లో నిర్వహించనున్న ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అమర శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గొట్టి మధుసూదన్ గుప్తా, కోశాధికారి తొలుపునూరి రవి గుప్తా సహా నూతన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఆర్య వైశ్య సంఘం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, యువతకు ప్రోత్సాహం వంటి అంశాల్లో నూతన కార్యవర్గం విశేష కృషి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావాలని, నూతన కార్యవర్గం సమాజానికి ఆదర్శప్రాయమైన సేవలు అందించాలని రాజ్ జితేందర్ నాథ్ ఆకాంక్షించారు.

# మత్తు పదార్థాలకు 'నో' చెప్పండి: విద్యార్థులకు చింతల మాణిక్య రెడ్డి పిలుపు




**అల్వాల్, ఆగస్టు 2 ప్రజా జ్యోతి** అల్వాల్ జొన్నబండలోని పల్లవి మోడల్ స్కూల్లో విద్యార్థుల్లో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో "నషా ముక్తి -- మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్య రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మద్యం, సిగరెట్లు, గుట్కా, పొగాకు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వ్యక్తి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తాయని ఆయన పేర్కొన్నారు. సరదాగా ప్రారంభమైన అలవాటు చివరకు వ్యసనంగా మారి జీవితాన్ని నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, కాలేయ వ్యాధులు, మానసిక సమస్యలు వంటి అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉందని, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, సమాజంలో గౌరవం కోల్పోయే పరిస్థితులు కూడా ఎదురవుతాయని వివరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి సారించి మంచి స్నేహితులను ఎంచుకోవాలని, క్రీడలు, యోగా, ధ్యానం, పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకోవాలని ఒత్తిడి చేసినా ధైర్యంగా "వద్దు" అని చెప్పే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మత్తుకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ, మాజీ సైనికురాలు స్వర్ణ, కత్తి రామ్, చీనా రావు, సూర్య తదితరులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాధరిణి రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆషాడ మాస జాతర

బోనాల మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్... ఆదర్శ్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఘనంగా జరుగుతున్న జాతర మరియు బోనాల పండుగ మహోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో కార్పొరేటర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ కౌన్సిలర్ సోందాస్ నిర్వహించిన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.హెచ్ సీయూ డిపో సమీపంలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. భవిష్యత్తులో కూడా దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఆయా దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# వైభవంగా బోనాల ఉత్సవాలు

పామెన, ముడిమ్యాల, మల్కాపూర్‌లో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు

డప్పు దరువులు.. పోతురాజుల విన్యాసాలతో సందడి





**చేవెళ్ల ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన, మల్కాపూర్ వార్డులతో పాటు ముడిమ్యాల గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. డప్పు దరువులు, మంగళ వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, మహిళల బోనాల ఊరేగింపులతో ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయాల వద్ద భక్తి గీతాలు, డప్పు వాయిద్యాలు, పోతు రాజుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పామెన వార్డులో కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి, మల్కాపూర్ వార్డులో కౌన్సిలర్ మాధవి యాదిరెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ఉత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలకు ఘనంగా జ్ఞానమాలల సమర్పణ



**అల్వాల్, ఆగస్టు 2 ప్రజా జ్యోతి** ఆల్వాల్ ప్రాంతంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ప్రజాకవి గద్దర్ విగ్రహాలకు 164వ జ్ఞానమాలల సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదాయపు పన్ను శాఖ అధికారి మహేందర్ రావు, ఎంఆర్పీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామ్ చందర్ హాజరై మహనీయుల విగ్రహాలకు జ్ఞానమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి జీవిత విశేషాలు, సమాజానికి అందించిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూ ప్రసంగించారు.ఈ సందర్భంగా నరసింహ ముదిరాజ్, కే. చందర్ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సి.ఎల్. యాదగిరి, ఎస్. శివశంకర్, బాలమల్లేష్, జీ. రాజయ్య, సి.ఎల్. కృష్ణ, రైల్వే బాలరాజ్, దప్పు ఆనంద్, ఎల్లమయ్య, కే. శ్రీనివాస్, సాయి, మూర్తి, చిత్తయ్య, సి. మహేందర్ తదితరులు పాల్గొని మహనీయులకు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షులు సి.ఎల్. యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సూర్యానగర్‌లో జయవంతంగా ఉచిత వైద్య శిబిరం



అల్వాల్, ఆగస్టు 2 ప్రజా జ్యోతి అల్వాల్‌లోని సూర్యానగర్ ఫేజ్--2లో ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోవర్ధన్ రావు ఆధ్వర్యంలో, ఎక్సెల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గొట్టిముక్కల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు రక్తపోటు, మధుమేహం తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సూర్యానగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా దాసరి రజని, దుర్గాబాయి దేశ్‌ముఖ్ శక్తిదళ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు, అలాగే సూర్యానగర్ నివాసులు అండే భూమయ్య, ప్రత్తి విమల, లత, దివ్య, జయమ్మ, బిక్షపతి, ఎస్. లక్ష్మి, రంగమన్నార్, గురుపాదం, జగన్నాథం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను తరచూ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య పరిరక్షణకు వైద్య సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# 22 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు...

**ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబాద్ 2003-2004 బ్యాచ్**

**షాబాద్, ఆగస్టు 02(ప్రజాజ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని అన్మోల్ గార్డెన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) షాబాద్ చదువుకున్న 2003--2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు యాదగిరి చారి, కుమారస్వామి, దేవిడ్ రెడ్డి, నర్సింలు, భాస్కర్ రెడ్డి, శ్రీశైలంతో పాటు అటెండర్ రాములు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... గెట్ టుగెదర్ సమావేశాలు చిన్ననాటి స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయి. స్నేహమే బలం... ఐక్యతే జీవితానికి పునాది. జీవితంలో ఉద్యోగ, వ్యాపార, ఆర్థిక రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం వల్ల స్నేహితుల కష్టసుఖాలు తెలుసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఇదే విధంగా గెట్



టుగెదర్ నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో 2003--2004 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు.

# పట్నం రుక్కమ్మకు సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళులు

**పట్నం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి**

**దశదిన కర్మలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రముఖుల పాల్గొనం**

**మొయినాబాద్ :ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి పట్నం రుక్కమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై ఘనంగా నివాళులర్పించారు. మొయినాబాద్ సమీపంలోని జేపీఎల్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పట్నం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు. వారు కూడా రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అనంతరం పట్నం మహేందర్ రెడ్డి, ఆయన సతీమణి పట్నం సునీతమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డిని కలిసి ఓదార్పు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు వేమ్ నరేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గండి విట్టల్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్,మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగగా, రుక్కమ్మ గారి సేవలను పలువురు నాయకులు స్మరించుకున్నారు. ఆమె కుటుంబ విలువలు, సమాజంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ నివాళు





లర్పించారు. పట్నం కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ నాయకులు తమ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించి ఓదార్చారు.


# తాండూరు రైల్వే స్టేషన్ లో పోలీసుల పెట్రోలింగ్

**మాదకద్రవ్యాలు తదితర వాటిపై ప్రత్యేకంగా**


**రాత్రి వేళ అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డిటెక్షన్ కిట్లతో తనిఖీ**

**ప్రయాణికులకు అవగాహన కల్పించిన పట్టణ పోలీసులు**

**తాండూరు ఆగస్టు 2 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా ఆదేశాల మేరకు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య నేతృత్వంలో తాండూరు సబ్-డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు సిబ్బందితో కలిసి తాండూరు పట్టణంలో విస్తృత స్థాయిలో పట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం సమీప ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి తనిఖీ చేశామని తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య వెల్లడించారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చిన దమాదక ద్రవ్యాలు విక్రయించకుండా నియంత్రణలో భాగంగా తాండూరు సబ్




డివిజన్ పోలీసులతో అణువణువు పెట్రోలింగ్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. అందులో భాగంగా పాత నేరస్తుల కదలికలు, మదకద్రవ్యాలను వినియోగించుకోవడం వంటి వాటిపై అనుమానితులను పూర్తిస్థాయిలో పరిశీలించడం కోసం నార్కోటిక్ డిటెక్షన్ కిట్లను ఉపయోగించి అనుమానిత వ్యక్తులు మాదక ద్రవ్యాలు వినియోగించారా అనే విషయాన్ని




పరీక్షించామని చెప్పారు.అలాగే ప్రజలు, ప్రయాణికులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించామని చెప్పారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించామని సూచించామని వెల్లడించారు.

# మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్





**బోనాల పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శనం పట్టణ ప్రజలకు సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థన**

పరిగి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా పరిగి పట్టణంలోని బహర్‌పేట్ మైసమ్మ దేవాలయంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించి, పట్టణ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.దఅలాగే ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు, పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయశంకర్ జయంతి వేడుకలకు అఖిలపక్ష కార్యాచరణ



**అల్వాల్, ఆగస్టు 2 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అమరవీరుల దీక్షా శిబిరంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులు, జేఏసీ నాయకులు పాల్గొని జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను ప్రకటించారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించేందుకు పరస్పరం చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సి.ఎల్. యాదగిరి, బీజేపీ నాయకుడు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, మంద శోభన్ బాబు, సంతోష్, సుధీర్, జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి, దయాకర్, బాలన్న, ముత్యాలు, కృష్ణ, నరసింహ, రవి, సురేష్, ఆంజనేయులు, సాయిరెడ్డి, మల్లేష్, అనిల్ రాజు, పరమేశ్వరరావు, సంగమేశ్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యం..!

**సొంత ఖర్చులతో బోరు మోటర్ ఏర్పాటు..!**




**నందిగామ, ఆగస్టు 02(ప్రజాజ్యోతి):** గ్రామస్తులకు సురక్షితమైన తాగునీటిని అందించాలని లక్ష్యంతో తల్లిదండ్రుల దివంగత దేపల్లె జయమ్మ, అంజయ్య గౌడ్ జ్ఞాపకార్థంగా నందిగామ మండలంలోని అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీలో దేపల్లె కుమార్ గౌడ్, శ్రీశైలం గౌడ్ తమ సొంత ఖర్చులతో గ్రామంలో బోరు మోటర్ ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామస్తులు అభినందించారూ. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచ్ కొమ్ము కృష్ణ, శంకరయ్య గౌడ్, నరసింహ, కావాలి కృష్ణ, అశోక్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, వార్డు సభ్యులు అంజి యాదవ్, కృష్ణయ్య, బుచ్చయ్య, నరసింహ, జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన మహిళా అరెస్టు

**మూడు తులాల బంగారం చైన్ స్వాధీనం**

**తాండూరు ఆగస్టు 2 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని మార్వాడి బజార్ లో ఓ మహిళా వద్ద నుండి మరో మహిళా బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన సదరు మహిళను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మార్వాడి బజార్ లో ఉంటున్న ఓ మహిళకు పరిచయస్తులైరలైన మహిళా మెడలో ఉన్న పుస్తెలతాడు చూసి మీ డిజైన్ చాల బాగుంది. ఇలాగే మా తమ్ముడి పెళ్లిలో మీలాంటి డిజైన్ చేయిస్తామని ఆ మహిళ మాయ మాటలు చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. దీంతో తేరుకున్న ఆ మహిళ తన పుస్తెలతాడును ఎత్తుకెళ్లినట్లు పట్టణ పోలీసులకు గత నెల 21న ఫిర్యాదు చేసిందని చెప్పారు.



ఇట్టి విషయం పై కేసు నమోదు చేసుకున్న పట్టణం పోలీసులు ఆదివారం రోజు బంగారు చైన్ దోచుకెళ్లిన నిందితురాలిని అదుపులోకి తీసుకొని దొంగతనం చేసిన మూడు తులాల బంగారాన్ని స్వాధీన పరుచుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

# సర్పంచ్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలదీసిన సున్నల వెంకటేష్

చౌడపూర్ మండలంలో వాట్సాప్ గ్రూప్ లలో వచ్చిన వాయిస్ రికార్డ్ వైరల్

గ్రామ సభలో ప్రజల ముందు నిలదీస్తావా అంటూ బెదిరింపులకు గురిచేస్తున్న సర్పంచ్ చెన్నయ్య

ప్రజల కోసం మాత్రమే పోరాడుతా నా సర్పంచి తో నాకు ప్రాణ హాని ఉంది.అంటున్న గ్రామస్తుడు

సర్పంచ్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని మర్చిపోయారు.గ్రామ ప్రజల కోసం వెంటనే నెరవేర్చాలి

మా గ్రామ ప్రజల కోసం ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే నా ప్రాణానికి సర్పంచిదే బాధ్యత

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 02 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని విఠలాపూర్ గ్రామపంచాయతీ లో ప్రజల మనోవేదన.నిన్న జరిగిన గ్రామసభలో ఎంపీడీవో,గ్రామపంచాయతీ కార్యదర్శి ముందే గ్రామ సర్పంచ్ తనను ఇష్టానుసారంగా తిట్టిందంట ఆవేదనకు లోనై కన్నీరు మున్నీరైన గ్రామస్తుడు. సున్నల వెంకటేష్ అధికారులు నాయకులు ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో కూడా విఫలమవుతున్నారంటే సిగ్గుచేటు అంటూ ఆవేదన.వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం విఠలాపూర్ గ్రామంలో సర్పంచ్ ని నిలదీసిన గ్రామస్తులు.సర్పంచ్ ఎన్నికల్లో కొత్త కాలనీలోని కొత్త ఇండ్లకు రోడ్డు,పాఠశాల కు పోయేందుకు దారి రోడ్డు విషయంలో తనను గెలిపిస్తే రోడ్డు వేస్తానని ప్రజల సమక్షంలో రోడ్డు వేయిస్తానని ఒప్పుకున్నాడు.ఈ రోజు గ్రామ సభలో సర్పంచ్ కు రోడ్డు విషయంలో నిలదీయడంతో నన్నే గ్రామ సభలో నిలదీస్తావా అంటు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సున్నాల వెంకటేష్ పై బెదిరింపులకు పాల్పడ్డాడు గ్రామ సర్పంచ్ చెన్నయ్య ...తనను బెదిరింపులకు గురిచేశాడని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పాడని తన మాట విని ఓట్లు వేసినవారికి మోసం చేశాడని కన్నీరు మున్నీరయ్యాడు.సెల్ ఫోన్ లో ఆడియో రికార్డ్ చేసి సోషల్ మీడియా,వాట్సాప్ గ్రూపులలో వేయడంతో మాట తప్పిన సర్పంచ్ అంటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలు రైతులకు డబ్బు చెల్లించాలి



**యాలాల్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని రాస్నశీ గ్రామ రైతులకు ఇంతవరకు వడ్లు అమ్మిన డబ్బులు రాలేదని ఈ విషయం పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప డిమాండ్ చేశారు. ఆదివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... యాలాల మండలం రాస్నశీ గ్రామశీ లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం లో ఆ గ్రామానికి చెందిన 1)మారి గల్ల కాశమ్మ,116 వడ్ల సంచులు,2)మొల్ల మనన్ 103 వడ్ల సంచులు 3) రైకల అజీమ్ 78 వడ్ల సంచులు,4) ఎనికేపల్లి మల్లప్ప 78 వడ్ల సంచులు 5)రయికల జుబేర బేగం 38 వడ్ల సంచులు 6)రాయికల పై మూద బేగం 32 వడ్ల సంచులు మరి కొంతమంది రాస్నామ్ గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లను అమ్మకశీ చేయడం జరిగిందన్నారు. కాని గత రెండు నెలల క్రితం ఈ రైతులు మరికొంతమంది కలిసి కొనుగోలు కేంద్రంలో వడ్ల అమ్మడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రైతుల ఖాతాలలో కి అమౌంట్ వేయకుండా ఐకేపీ అధికారులు ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలలో డబ్బులు వేయడం జరిగిందన్నారు .ఇట్టి డబ్బుల కోసం రాస్నామ్ గ్రామానికి చెందిన పేద రైతులు అనేకసార్లు కొనుగోలు కేంద్ర నిర్వాహకులను అడిగినా ప్రాదేయపడిన ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేయడం జరిగిందన్నారు. రైతులు ఆరు కాలం కష్టపడి పంట పండించి ఎలాంటి మధ్య వర్తుల లేకుండా ఉంటుంది అని నమ్మిన రైతులు వడ్లను ప్రభుత్వానికి అమ్మితే అధికారులు మాత్రం రైతులను వివక్ష చూపిస్తూ అవహేళనచేసే విధంగా ఐకెపి అధికారులు మాట్లాడుతున్నారన్నారు. గత రెండు నెలల నుండి రైతులు వడ్లు కొనుగోలు కేంద్రంలో అమ్మినప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడం ఏంటి అని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు రాస్నశీ గ్రామంలో పూర్తి సమగ్ర విచారణ చేసి రైతుల విషయం లో నిర్లక్ష్యం వహించిన వారి పై చట్ట పరం అయినా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి సమస్య పరిష్కరించని ఎడల జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం మండల నాయకులు కోరని గణేష్,మారిగోళ్ళ అనంతయ్య,మొల్ల మనన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎదురెక్కుతున్న గోదావరి జలాలు



**ధర్మారం/ రామడుగు/ మల్యాల/ మెట్‌పల్లి రూరల్ :** ఎస్సారెస్పీ పునర్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎస్సారెస్పీ వైపు ఎదురెక్కుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ -2 పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ధర్మారం మండలం నంది మేడారంలోని నంది, రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రీ పంప్‌హౌస్‌లతో పాటు, పునర్జీవ పథకం ద్వారా జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్, మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట పంప్‌హౌస్‌లలో ఆదివారం నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. నంది, గాయత్రీ పంప్‌హౌస్‌ల ద్వారా వరదకాలువకు వస్తున్న జలాలు.. అక్కడి నుంచి ఒకవైపు శ్రీరాజరాజేశ్వర జలాశయానికి తరలుతుండగా, మరోవైపు రాంపూర్, రాజేశ్వర్‌రావు పంప్‌హౌస్‌ల ద్వారా ఎస్సారెస్పీ వైపు ఎదురెక్కుతున్నాయి.

## జాతీయ చేనేత దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలి..

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక**

**తంగళ్లపల్లిలో కరపత్రాల ఆవిష్కరణ**

**చేనేత వర్గాలకు తెలంగాణ చేనేత ఐక్యవేదిక పిలుపు**

**సిరిసిల్ల :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్న చేనేత చైతన్య మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ఆదివారం మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కరీంనగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో జరిగే ఈ మహాసభలో చేనేత కళాకారులు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, అలాగే నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు సన్మానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చేనేత వర్గాలకు చెందిన కులబంధువులు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

# అవిగో కాళేశ్వరం ఎత్తిపోతలు..






**పెద్దపల్లి, :** 'కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కాళేశ్వరం గుడి కాదు.. లేకపోతే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి చెందిన రెండు పియర్లు కాదు.. ఒక బళార్ధక సాధక ప్రాజెక్టు పేరు కాళేశ్వరం.. ఆ కాళేశ్వరంలో అంతర్భాగమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, నంది మేడారం నందీ పంపులు, నందీ రిజర్వాయర్, రాంపూర్ పంపులు, మిడ్ మానేరు గ్రావిటీ కెనాళ్లు, అండర్ టన్నెళ్లు, వందలాది పంపుల ఎత్తిపోతలు, వందలాది విద్యుత్ సబ్ స్టేషన్లు, వేలాది కిలో మీటర్ల కెనాళ్లు.. ఇవన్నిటి సంగమమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 94వేల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు.. అంతే కానీ కాంగ్రెస్ పార్టీ చెబుతున్నట్లు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, ఇతర మంత్రులు చెబుతున్నట్లు మేడిగడ్డలో కుంగిన రెండు పియర్లు కాదు..'అని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం తేట తెల్లం చేసింది.

ఆదివారం జగిత్యాల జిల్లా కోటి లింగాల, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నంది పంపు హౌజ్‌లోని డెలివరీ సిస్టర్న్?ను మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, టీ. జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, సుంకే రవిశంకర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్లు తులా ఉమ, దావ వసంతతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండగానే తెలంగాణ అంతటికీ సాగు నీరు త్రాగు నీరు రాదని, ఆ నీళ్లు వినియోగించుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన పంపులు ఎత్తిపోయాలి, రిజర్వాయర్లు ఒడిసి పట్టాలి, పంపులు ఎత్తి మిడ్ మానేరును నింపాలి అలా తెలంగాణ అంతటికీ కాళేశ్వరంలో అంతర్భాగమైన సొరంగ మార్గాలు, అండర్ టన్నెళ్లు, గ్రావిటీ కెనాళ్ల ద్వారా తెలంగాణ అంతటికీ సాగు త్రాగు నీరు అందుతుందని కాంగ్రెస్ చెబుతున్న మేడిగడ్డ రెండు పియర్లు కేవలం 500ల కోట్లు కూడా కాదని తేట తెల్లం చేసింది.

**ఇవిగో నంది డెలివరీ సిస్టర్న్?లో కాళేశ్వరం ఎత్తిపోతలు : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు తలపెట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండేదని, గేట్లు పెడితే రాయపట్నం వంతెనను నిర్మించాల్సి వస్తుందని, ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం ఇవ్వాల్సి వస్తుందని కనీసం ఆ ప్రాజెక్టుకు గేట్లు కూడా బిగించలేదని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లో ఆ సమయంలో కేవలం ఆరోజు 35లక్షల ఎకరాలకే నీళ్లు ఎందుకు వచ్చాయని.. వరి పంట 68లక్షలే ఎందుకు పండిందని..? కేసీఆర్ వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అయిన తర్వాత కోటి 60లక్షల ఎకరాలకు నీళ్లు ఎట్లా వచ్చాయని, రెండు కోట్ల 68లక్షల పంట ఎట్ల పండిందో జవాబు చెప్పాలన్నారు. మీరు కట్టిన ఎల్లంపల్లి నుంచే నీళ్లు పారితే.. ఎల్లంపల్లి నుంచే రాష్ట్రం అంతా 240టీఎంసీల నీళ్లు వచ్చేటట్టు ఉంటే.. ఆరోజు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు నిర్మాణానికి ఎందుకు ప్రతిపాధన చేశారో చెప్పాలన్నారు. ఎల్లంపల్లే సరిపోతది కదా.. మరి మీరు ఇప్పుడు తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ కట్టి తీరుతం అని ఎందుకు అంటున్నారో ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపాధనలకే పరిమితం అయ్యారు.

కనీసం అక్కడ తట్టెడు మట్టి కూడా తీయలే.. కబుర్లతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అంటే కేవలం ఒక్క మేడిగడ్డ కాదు.. ఒక బ్యారేజీ కాదు.. కాళేశ్వరం అంటే అనేక బ్యారేజీల నిర్మాణం, అనేక రిజర్వాయర్ల నిర్మాణం, వేల కిలో మీటర్లు గ్రావిటీ కెనాల్స్??, అండర్ టన్నెల్స్??, పంపు హౌజ్‌లని మా నాయకులు హరీష్‌రావు, కేటీఆర్ ఇవన్నీ చెప్పీ చెప్పీ ప్రజలకు అర్థం అవుతున్నా.. కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు, నాయకులకు మాత్రం అర్థం కావడం లేదన్నారు. అర్థమై నటిస్తున్నరా.. లేదా మరో మారు ప్రజలను మోసం చేద్దామనే కుట్ర పూరితం తప్ప ఇందులో ఏమీ లేదన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఎల్లంపల్లి నుంచి ఎలా మిడ్ మానేరుకు నీళు పోతున్నాయో వివరించేందుకే ఈ యాత్ర చేపట్టామన్నారు.

ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన నంది, రాంపూర్ పంపు హౌజ్‌లు రిజర్వాయర్ల ద్వారానే ఎత్తిపోతల ద్వారానే మిడ్‌మానేరుకు నీళ్లు పోతున్నాయన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియాలని బీఆర్ఎస్ బృందం ఇక్కడికి వచ్చిందన్నారు. ఇగో మీ కళ్ల ముందు కనబడుతున్న నీళ్లు ఎల్లంపల్లి నుంచి మోటార్లు ఆన్ చేయకుండానే ఇక్కడికి వచ్చినవా.. ఈ మోటార్లు కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్-2లోనివి కాదా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన ఎల్లంపల్లి ప్రాజెక్టు, నంది పంపు హౌజ్ ఈ నిర్మాణం అంతా కాళేశ్వరంలో భాగమే. ఈ కాళేశ్వరం పంపులు ఆన్ చేస్తేనే నంది డెలివరీ సిస్టర్న్? ద్వారా నంది రిజర్వాయర్ నిండుతది.. నందీ రిజర్వాయర్ నిండితేనే గాయత్రీ పంపు హౌజ్‌కు నీళ్లు పోతాయి. ఈ కనీస అవగాహణ లేకుండా.. ఇవన్నీ ఏం తెలియకుండా గాలికి మాట్లాడుతున్నారు మంత్రులు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నట్లుగా గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లుంటేనే రాష్ట్ర మంతా నీళ్లు పారుతాయనుకుంటే.. తెలంగాణ రాక పూర్వం రాష్ట్రంలో నీళ్లెందుకు లేవో మంత్రి అడ్లూరి సమాధానం చెప్పాలన్నారు.

**గోదావరి జలాలను తెలంగాణ బీళ్లకు మళ్లించింది కేసీఆర్ : మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

గోదావరి జలాలను రైతులకు అందించి సస్యశ్యామలం చేసింది కేసీఆర్ అన్నారు. తెలంగాణ సాగు, తాగు నీటి కష్టాలు లేకుండా ముందుచూపుతో కరువు అనే మాటే లేకుండా కాళేశ్వరం నిర్మించారన్నారు. నది జలాలను ఎలా వాడుకోవాలో తెలిసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని దిగువకు వెళ్ళే నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎగువకు పారెలా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. శ్రీరాంసాగర్ వరద నీరు కాలువల ద్వారా, గ్రావిటీ ద్వారా కిందకు వెళ్తాయి. ఎల్లంపల్లి నుండి పంప్ హౌజ్‌ల ద్వారా నీటిని ఎగువకు తరలించే ఆలోచన చేసింది కేసీఆర్ అన్నారు. ఎల్లంపల్లి నుంచే నీళ్ళు ఇస్తున్నామని అంటున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి లేదని వారు విమర్శించారు. కన్నెపల్లి వద్ద కాపర్ డ్యాం ఎందుకు నిర్మాణం చేయడం లేదని, దేవుడు కరుణిస్తే ఈ నీళ్లు వచ్చాయి లేకుంటే కాంగ్రెస్ నాయకులు ఏం చేసేవారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఈ మూరపు ఆలోచనలు మానుకోవాలన్నారు. కరువులో ఆదుకుంది కాళేశ్వరం ప్రాజెక్టు అని, అంతా అయిపోయాక ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్ఆర్ఎస్పీ సందర్శనలు చేయడం ఏమిటో అర్థం కావడలం లేదన్నారు.

భగవంతుడు కరుణించి వర్షాలు పడితే కాంగ్రెస్ నేతలు రాజకీయం చేస్తున్నారు. ఒకవైపు వాళ్ల ముఖ్యమంత్రికి అవగాహణ లేదు నీళ్లపైన.. మరో వైపు వాళ్ల మంత్రులకు అవగాహణ లేదు. ముఖ్యమంత్రి స్వయంగా దేవాదుల ఏ బేసిన్ కింద ఉన్నదో తెలియదు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంత్రి అయ్యాక నీళ్లు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతున్నాయనే కనీస అవగాహణ లేకుండా మాట్లాడుతున్నాడు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు వెళు తున్నాయంటున్నాడు. నీళ్లపై వాళ్లకు అవగాహణ కల్పించేందుకే ఈ రోజు ఈ యాత్ర పెట్టుకోవడం జరిగిందన్నారు. మాజీ ఎంపి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి నీళ్ల గురించి కాళేశ్వరం జలాల గురించి ఏబీసీలు కూడా తెలియదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే వాళ్లు కాళేశ్వరం గుడి అనుకుంటున్నారన్నారు.

కాళేశ్వరం అనేది దేశంలోనే ఒక గొప్ప ప్రాజెక్టు. చాలా పెద్ద ప్రాజెక్టు. ఆయనకు అవగాహణ లేదు. ఆయనకే కాదు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా అవగాహణ లేదన్నారు. నీళ్లపైన తెలంగాణ ఉద్యమకారులకు ఉన్న కనీస అవగాహణ ఈ కాంగ్రెస్ మంత్రులకు లేదన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు గ్రావిటీ ద్వారా పోతది అంటున్నారు. ఇక్కడ నంది డెలివరీ సిస్టర్న్?కు ఇక్కడ పంపులు ఆన్ చేయకుండానే వస్తున్నాయా..? అని ప్రశ్నించారు. ఈ గుట్టళ్లల్లో నుంచి ఉబికి వస్తున్నాయా..? ఎల్లంపల్లి నుంచి ఈ నంది మేడార్ డెలివరీ సిస్టర్న్?కు 100మీటర్ల ఎత్తుకు వచ్చి ఇక్కడ పోస్తున్నాయన్నారు. దాదాపుగా ఇక్కడికే 200ల అంతస్థుల భవనంపై ఎత్తునుంచి పోస్తున్నాయన్నారు.

**కాళేశ్వరంతో కరువును దూరం చేసింది కేసీఆర్.. :ఎమ్మెల్సీ ఎల్. రమణ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కరువు ప్రాంతంగా ఎండిన చెరువులు, కుంటలతో కనిపించేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అయిందన్నారు. కాళేశ్వరంపై ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు వాస్తవాలు కనిపిస్తున్నాయన్నారు. నంది పంప్ హౌజ్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదా.. ఈ ఎత్తిపోతలు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోనివి కాదా..? అని ప్రశ్నించారు. కళ్లున్న కబోదుల్లారా ఈ దృశ్యాలను చూసైనా అవగాహణ పెంచుకోవాలన్నారు. కాళేశ్వరంపై కక్ష గట్టి, కేసీఆర్‌పై కోపంతో ఈ పంపులు ఆన్ చేయకుండా ఇన్ని రోజులు ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. ఇప్పుడు తప్పక పంపులు ఆన్ చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఎప్పుడూ కరువు ప్రాంతంగా ఉంటుండే.. సీఎంగా కేసీఆర్ గొప్ప ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారన్నారు. ప్యాకేజీ 6 పంపులు ఎత్తిపోస్తున్న నీరే సజీవ సాక్ష్యమని, తెలంగాణ ప్రాంతానికి సాగు తాగు నీరు ఇచ్చేది ఇలాగే అన్నారు. ఇదే సజీవ సాక్ష్యమని అగో ఎల్లంపల్లి నుంచి నీళ్లను ఇక్కడ ఎత్తిపోస్తున్నది కాళేశ్వరం ప్రాజెక్టులోని నందిమేడారం పంపులే అన్నారు. ఇక్కడ ఒక నది ప్రవాహం ఎలా వస్తున్నదో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ ప్రాజెక్టును కాపాడుకొని సుస్థిరమైన ఆయకట్టు, త్రాగునీటి కోసం కృషి చేస్తామన్నారు. ఏపరిస్థితులోనైనా ప్రజల ప్రయోజనాలను కాపాడుకుంటామని, గోదావరి జలాలను ఒడిసి పట్టి ఈ నంది పంపులతో నంది మేడారం రిజర్వాయర్‌ను నింపుకొని రాంపూర్ పంపులతో మిడ్ మానేరును నింపు కుంటున్నామన్నారు.